# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 01 నవంబర్ | 2023 | పేజీలు: 8




### బీసీలకు పార్టీలో తగిన గుర్తింపునివ్వాలి



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 31 మనం న్యూస్:** ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీలకు సముచిత స్థానం అధిష్టానం కల్పించాలని ఆ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర సీనియర్ వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఇతర పార్టీలు బీసీలను గుర్తించి వారికి తగిన స్థానాలను ఇస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీలో అగ్రకులస్తుల కనుసన్నల్లోనే ఇంకా బీసీలు పని చేయాల్సి వస్తుందని, ఇంకా ఎంతకాలం ఇలా ఉండాలని, జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న తమకు పార్టీలో ఎమ్మెల్యే, ఎంపిలుగా అవకాశాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏంతో కాలం పార్టీని నమ్ముకుని ఉన్న సీనియర్ బీసీ నాయలకు మూడవ విడుత పార్టీ ఎమ్మెల్యే సీట్ల కేటాయింపులో స్థానం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ రాష్ట్ర కోఆర్డీనేటర్ బెంజారపు రమేష్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి సైదులు, నాయకులు పేర్ల గిరి యాదవ్, పరుషరాములు, రమేష్‌యాదవ్, శ్యామ్, బంటి, శంభయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాషాయం... ఎదురీదక తప్పద...?


- హస్తం గులాబి మధ్యలో సత్త చాటేనా
- పేట సెగ్మెంట్‌పై దశాబ్ధాల కాలంగా కన్ను
- నిత్యవసర ధరల పెంపుతో సామాన్యులకు దూరం
- అమిత్ షా చరిష్మా కలిసొచ్చేనా....?
- ఇప్పటికే ఒకరిద్దరు నేతలు పార్టీ పిరాయింపు

**సూర్యాపేట అక్టోబర్ 31 మనం ప్రతినిధి**

రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గులాబి, కాంగ్రెస్ పార్టీలతో పాటు, బీసీ నినాదాన్ని బలంగా ఎత్తుకుని బిఎస్పీ వంటి పార్టీలు పేట సెగ్మెంట్‌పై నజర్ పెట్టాయి... ఇందులో భాగంగా భారతీయ జనతా పార్టీ దశాబ్ధాల నుండి పేట నియోజకవర్గంలో పాగ వేసేందుకు తీవ్ర కసరత్తు చేస్తు వస్తుంది.... ఆ పార్టీ నుండి బరిలోకి దిగిన సంకినేని వెంకటేశ్వర్రావు 2018 జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ తర్వాత స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే..... కేంద్రంలో రెండు పర్యాయాలు అధికారాన్ని చేపట్టి పాలనను సాగిస్తున్న కమలదళం పేట నియోజకవర్గంలో ఆ పార్టీ ప్రభావం చూపలేక పోతుంది..... దీనికి కర్ణుడి చావుకు వెయ్యి కారణాలు అన్నట్టుగా పలు విమర్శలు వినిపిస్తున్నాయి......

2లో









### గోదావరి జలాలతో సాగునీటి సమస్యకు
# శాశ్వత పరిష్కారం..!

- లక్ష ఓట్ల మెజార్టీతో భాస్కరరావును గెలిపించాలి..!
- యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో స్థానికులకే ఉద్యోగ ఛాన్స్
- మంచి పనుల కోసం పరితపించే నాయకులను గెలిపించాలి..!
- ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కెసిఆర్
- డిండి, ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తిచేస్తా
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సీఎం కేసీఆర్ సుడిగాలి పర్యటన

**మిర్యాలగూడ అక్టోబర్ 31 (మనం న్యూస్) :**
వ్యక్తిగత పనుల నిమిత్తం కాకుండా నిరంతరం మిర్యాలగూడ నియోజకవర్గ సంక్షేమ, అభివృద్ధికి తనను సంప్రదించడంతో పాటు వివిధ స్కీములు, అభివృద్ధి పనులపై కీలకమైన నిర్ణయాల్లో భాగస్వామిగా కుడి భుజంగా, సలహాదారుగా ఉంటునటువంటి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావును నియోజకవర్గ ప్రజలు లక్ష ఓట్ల మెజార్టీ తో గెలిపించాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ కు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర రావు తమ దృష్టికి తెచ్చిన ప్రతిపాదనలను **మిగతా 2లో...**



### ఎన్నికల విధులను ప్రణాళిక బద్దంగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ జండగే హనుమంతు కొండిబా

3లో

### చేసినవి ప్రజలకు చెప్పడానికి బీఆర్ఎస్‌కు వంద ఉంటే.. కాంగ్రెస్‌కు ఏమి లేదు

– బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

4లో

### రాష్ట్రీయ ఏక్తా దివాస్

లోపలి పేజీల్లో ...

c m y k

## రాష్ట్రీయ ఏక్తా దివాస్ నిర్వహించిన ఎస్పీ



**సూర్యాపేట అక్టోబర్ 31 మనం ప్రతినిధి:** రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని ఎస్పీ రాహుల్ హెగ్డే జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని పోలీస్ ఉద్యోగుల చేత ప్రతిజ్ఞను చేయించడం జరిగిందని, వల్లభాయ్ పటేల్‌తో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం ఉందని, భారతదేశాన్ని ఐక్యం చేసిన మహ వ్యక్తి పటేల్ అని అన్నారు. జాతీయ సమైఖ్యతకు పునరాంకితమై మాతృదేశానికి మనవంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ రవి, ఎస్సైలు ఐలయ్య, కుశలవ, సాయిరాం, సందీప్, సిబ్బంది తేదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుని అంతిమ యాత్రలో పాల్గొన్న పటేల్ రమేష్‌రెడ్డి



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 31 మనం న్యూస్:** సోమవారం గుండెపోటుతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నామ ప్రవీణ్(42) అంతిమ యాత్రలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం మృతుడు ప్రవీణ్ స్వగ్రామం గాయంవారి గుడెంలో అంత్యక్రియలు నిర్వహించారు. శోభయాత్రలో రమేష్‌రెడ్డి ముందుండి కార్యక్రమాన్ని నిర్వహించారు. మృత దేహాన్ని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి వంటి పలువురు ముఖ్య నేతలు సందర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వైస్ ఎంపీపీ



**నాగారం, అక్టోబర్31(మనం న్యూస్):** నాగారం మండల కేంద్రంలో ఇటీవల మరణించిన కన్నెబోయిన అవిలయ్య కుటుంబ సభ్యులను మంగళవారం వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల పరామర్శించారు. ఆనంతరం 5000 రూపాల ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ గుండగాని అంబయ్య, ఉపసర్పంచ్ కన్నెబోయిన భద్రయ్య, కూరం వెంకన్న, అనంతుల సత్తయ్య, కత్తుల వెంకన్న, చిప్పపల్లి సోమయ్య, ఎలుక సైదులు, అంజయ్య, రాములు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాషాయం...ఎదురీదక తప్పద...?

**సూర్యాపేట అక్టోబర్ 31 మనం ప్రతినిధి:** రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గులాబి, కాంగ్రెస్ పార్టీలతో పాటు, బీసీ నినాదాన్ని బలంగా ఎత్తుకుని బిఎస్పీ వంటి పార్టీలు పేట సెగ్మెంట్‌పై నజర్ పెట్టాయి... ఇందులో భాగంగా భారతీయ జనతా పార్టీ దశాబ్దాల నుండి పేట నియోజకవర్గంలో పాగ వేసేందుకు తీవ్ర కసరత్తు చేస్తువస్తుంది.... ఆ పార్టీ నుండి బరిలోకి దిగిన సంకినేని వెంకటేశ్వర్రావు 2018 జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ తర్వాత స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే..... కేంద్రంలో రెండు పర్యాయాలు అధికారాన్ని చేపట్టి పాలనను సాగిస్తున్న కమలదళం పేట నియోజకవర్గంలో ఆ పార్టీ ప్రభావం చూపలేక పోతుంది..... దీనికి కర్ణుడి చావుకు వెయ్యి కారణాలు అన్నట్టుగా పలు విమర్శలు వినిపిస్తున్నాయి...... ఇప్పటికే అధికార బిఆర్ఎస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పోటాపోటీ పడుతుండగా బహుజన రాజ్యం రావాలని బిఎస్పీ అభ్యర్థి గెలుపుకోసం కాళ్లకు బలపం కట్టుకుని తిరుగుతున్నారు..... దీంతో ఈ సార్వత్రిక ఎన్నికల్లో సూర్యాపేట సెగ్మెంట్‌లో కమలనాథుల పరిస్థితి ఎలా ఉండబోతుందోననే ఉత్కంఠ ఆ పార్టీ శ్రేణుల నుండే వినిపిస్తుంది..... ఇటివల కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా సూర్యాపేటలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తే బీసీనేతనే ముఖ్య మంత్రిని చేస్తానని అనటం విధితమే..... అయినప్పటికి పట్టణ, గ్రామీణ స్థాయిలో ఆ నినాదానికి స్పందన కనచూపుమేరలో కనబడటకపోవడం గమనార్హం..... పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్‌తో పాటు నిత్యవసర సరుకుల ధరలకు కళ్లెం వేయడంలో కేంద్ర ప్రభుత్వం దశాబ్ధకాలంగా విఫలమైందనే విమర్శలు గుప్పుమంటున్నాయి...... వంట గ్యాస్‌పెంపుతో ముఖ్యంగా మహిళల ఓట్లపై ప్రభావం చూపుతుందని, రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయ పడుతున్నారు.... దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ గెలిస్తే.... రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం..... మరోపక్క బిఆర్ఎస్ పార్టీ సైతం రూ. 400లకే గ్యాస్‌సిలిండర్‌ను అందజేస్తామని బహిరంగంగా ప్రకటించడం సామాన్య ప్రజల్లోకి లోతుగా వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి...... ఇదికూడా బిజెపికి మైనస్ అనే చెప్పవచ్చు..... ఇదిలా ఉండగా ఇటివల భారతీయ జనతా పార్టీ నుండి జిల్లా మైనార్టీ నాయకునితో పాటు, పలువురు ఇతర పార్టీలో చేరడం ఆ పార్టీ నియోజకవర్గ నాయకులను ఒకింత కలవరానికి గురి చేస్తుంది...... ఏది ఏమైనా గత ఎన్నికలతో పోలిస్తే ఈ సారి సూర్యాపేట నియోజకవర్గంలో చతుర్ముఖపోటీ జరుగే అవకశాలు కనిపిస్తున్నాయి.... వీటన్నింటిని అధిగమించి రాబోయే రోజుల్లో భాజాపా సూర్యాపేట సెగ్మెంట్‌లో ఏ మేరకు ఓట్లును రాబడుతుందో వేచి చూడాల్సిందే మరి......

# గోదావరి జలాలతో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం..!

**(మొదటి పేజి తరువాయి)**
నెరవేరుస్తామన్నారు. రైతుబంధు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇవ్వడం సరికాదని చెబుతున్న కాంగ్రెస్ నేతల తీరును గుర్తించాలన్నారు. రైతుల స్థితిగతులను మార్చేందుకు రైతుబంధు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు కృషితోనే మిర్యాలగూడ నియోజకవర్గానికి రూ. 30 వేల కోట్లతో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్ వచ్చిందన్నారు. స్థానిక యువతకే పవర్ ప్లాంట్ లో ఉద్యోగ అవకాశాలు వచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలను తీసుకోవచ్చి సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. తలసరి ఆదాయం, సరి విద్యుత్ వినియోగం, మంచినీటి సరఫరాలో ఇతర రాష్ట్రాల కంటే దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. ముస్లిం మైనార్టీలకు ప్రత్యేక గురుకులాను ఏర్పాటు చేయడంతో పాటు ఇతర సంక్షేమ పథకాలతో వారిని అభివృద్ధి చేస్తోందన్నారు. ముస్లిం మైనార్టీలు భాస్కరరావు గెలుపుకు కృషి చేయాలని కోరారు. గిరిజనుల అభివృద్ధికి తండాలను గ్రామపంచాయతీ మార్చిందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో లిఫ్ట్ ఇరిగేషన్లు, రాష్ట్రంలో ఇతర సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తే ఇప్పటికే రాష్ట్రంలో వస్తున్న ప్రస్తుత దిగుబడి 3 కోట్ల టన్నుల ధాన్యం కు మొత్తం 4 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందన్నారు. ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి, జెడ్పి చైర్మన్ బండ నాగేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ట్రైకార్ చైర్మన్ రాంచందర్ నాయక్, ఎమ్మెల్సీ మధుసూదన చారి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, ఎఎంసి చైర్మన్ బైరం బుచ్చయ్య, జెడ్పి కో ఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, యద్రమల్ల దినేష్, సముద్రాల వినయ్ పాల్గొన్నారు.

# డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తిచేస్తా

- సీఎం కేసీఆర్
- నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సీఎం కేసీఆర్ సుడిగాలి పర్యటన
- దేవరకొండ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



**చింతపల్లి అక్టోబర్ 31 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. హుజూర్నగర్, మిర్యాలగూడ, తుంగతుర్తి, దేవరకొండ నియోజకవర్గం లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని ప్రస్తుత ఎమ్మెల్యేలు బారాసా అభ్యర్థులను గెలిపించాలని సీఎం కేసీఆర్ సూచించారు. ఈ తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అన్ని రంగాలలో ప్రగతి సాధిస్తుందన్నారు. 50 సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులు ప్రజా సొమ్మును దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని చీకటిగా మార్చారన్నారు. దేవరకొండ నియోజకవర్గం లోని డిండి ఎత్తిపోతల లిఫ్ట్ ప్రాజెక్టులు పండ్లు పూర్తి చేసి 5 ఎకరాల వరకు సాగు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నేతృత్వంలో దేవరకొండ పట్టణంలో సుందర మనోహరంగా రూపుదిద్దుకుంటుందన్నారు. గిరిజన గ్రామాలను తాండాలుగా మార్చి గ్రామ స్వరాజ్యం స్వపరి పాలన చేయుటకు చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ప్రజలందరూ కులాలు మతాలు కాకుండా సమాజంలో ఉన్నతమైన వ్యక్తి కి ఈసారి అవకాశం ఇచ్చి అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. రాష్ట్రంలో వితంతు వికలాంగుల పింఛన్ సకాలంలో అందించేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. మహిళల సంక్షేమం కోసం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, గృహలక్ష్మి బీసీ బందు రైతు రుణమాఫీ, రైతుబంధు రైతు బీమా వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని దిమా వ్యక్తం చేశారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కేవలం తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాల పరిపాలనలో అభివృద్ధి చేశామన్నారు. ప్రజలందరూ ఆలోచన చేసుకొని అభివృద్ధి చేసే నాయకులను ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో ప్రజలకు లేనిపోని మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని వాటిని తిప్పి కొట్టడానికి కార్యకర్తలు అందరూ సైనికునీలా పనిచేయాలన్నారు. గ్రామాలు అభివృద్ధి చేయుటకు గ్రామంలో సిసి రహదారులు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డు, మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించి తగిన చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. రాష్ట్రంలోనీ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, రాజ్యసభ్య సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, హుజూర్నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి తనయుడు అమిత్ రెడ్డి, మధుసూదనా చారి, వెంకటేశ్వర రెడ్డి, నల్లగొండ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ కమిటీ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, దేవరకొండ బిఆర్ఎస్ నాయకులు, చింతపల్లి మండల బీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, బాదేపల్లి పులిరాజు, మాస భాస్కర్, మల్లోజు జగన్ చారి, బాదేపల్లి నిరంజన్ గౌడ్, కాషగొని యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుతోట నరసింహ, పోలేపల్లి నరేష్, జిట్ట జగన్, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదు

- తెలంగాణ కాంగ్రెస్‌లో డజన్‌మంది సీఎం పదవికి పోటీ
- ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని బంపర్ మెజార్టీతో గెలిపించాలి





**హుజూర్‌నగర్,అక్టోబర్31, మనంన్యూస్:** తెలంగాణ కాంగ్రెస్ నాయకులు దద్దమ్మలు కావడం వల్లనే 1956లో స్వతంత్ర రాష్ట్రంగా ఉన్న హైదరాబాద్ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో విలీనమై 58సంవత్సరాలు ఆంధ్ర పాలనలో అన్ని రంగాల్లో దోపిడి కాబడి గోసపడి తెలంగాణ రాష్ట్ర సమితి ద్వారా తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాధ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రజలు మంచి పనిచేసే వారిని గుర్తించి ఆలోచించి ఓటు వేయాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని ఆ పార్టీలో డజన్‌మంది ముఖ్యమంత్రి పదవి రేస్‌లో ఉన్నారని రైతుబంధు, ధరణిని ఎత్తివేస్తామన్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ఆసరా పెన్షన్లు, రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, బీసీ, దళితబంధు పథకాలు, రేషన్‌ద్వారా సన్న బియ్యం పంపిణీ, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనపథకం, కంటి వెలుగు, రూ. 400లకే వంట గ్యాస్ వంటి సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృత్తంగా తీసుకెళ్ళి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని బంపర్ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్నారని, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కోరిన విధంగా పారిశ్రామిక కేంద్రం నిర్మాణం ఎన్‌ఎస్పీ కెనాల్ ఆధునికరణ పనులు, ఎత్తిపోతల పథకాలు, లిఫ్ట్ నిర్మాణాలు, చేపట్టి ప్రతి ఏకరాకు సాగు నీరు అందేందుకు సహకరిస్తానన్నారు. వరిసాగులో దేశంలోనే తెలంగాణరాష్ట్రంలో 2వ స్థానంలో ఉందని తెలంగాణ రైతుల కళలను సాకారం చేసిన ఘనత నాదే అన్నారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుభీమా పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. ధరణి వ్యవస్థ ద్వారా రైతుల భూములకు రక్షణ కల్పించామన్నారు. నవంబర్ 30న జరిగే పోలింగ్ రోజు కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... హుజూర్‌నగర్ నియోజకవర్గానికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చానని 4సంవత్సరాల పాలన కాలంలో రూ.4వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. జనం మధ్యలో ఉన్న జనం కోసమే పనిచేశా ప్రజలు ఆశీర్వధించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూధనచారి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, కాసోజు శంకరమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులను ప్రణాళిక బద్దంగా నిర్వహించాలి



- జిల్లా కలెక్టర్ జండగే హనుమంతు కొండిబా

**భువనగిరి, అక్టోబర్ 31 (మనం న్యూస్):** ఎన్నికల విధులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే. జెండగే సూచించారు. మంగళవారం నాడు ఆయన వివిధ విభాగాల నోడల్ అధికారులతో సమావేశమై ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించారు. నామినేషన్స్, ఎక్స్పెండిచర్, పోలింగ్, కాన్ఫిడెన్షియల్ మెటీరియల్, ఈవీఎం సంబంధించిన ఫార్మాట్ మెటీరియల్ మేనేజ్మెంట్ ప్లాన్ పూర్తి చేయాలని, అబ్జర్వర్స్, టీములకు, పోలింగ్ రోజు సెక్టార్ల వారిగా కావలసిన వాహనాల కోసం పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని, వెహికిల్స్ కండిషన్, సిబ్బందిని సమకూర్చాలని ఆదేశించారు. స్వీప్ ప్రచార కార్యక్రమాల ద్వారా ఓటు వేసే విధానం, ఓటరు చైతన్యంపై కళాశాలల విద్యార్థులతో ర్యాలీలు, కార్యక్రమాలు చేపట్టాలని, యువత పెద్ద ఎత్తున ఓటింగులో పాల్గొనేలా కార్యక్రమాలు రూపొందించాలని, చేపట్టిన కార్యక్రమాలను డాక్యుమెంటేషన్ చేయాలని తెలిపారు. ఎం.సి.సి. నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, సి-విజిల్ ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. దివ్యాంగులు, 80 సం. ల పైన వయస్సు వారికి పోస్టల్ బ్యాలెట్ కల్పించాలని, పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేస్తామనే వారికి రవాణా సౌకర్యం కల్పించాలని, వీల్ చైర్స్ నడిపించడానికి కావలసిన వాలంటీర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మీడియాలో పెయిడ్ న్యూస్, అభ్యంతరకర వార్తలను పరిశీలించాలని, ఫేస్ బుక్, ట్విట్టర్ ఇతర సోషల్ మీడియాపై పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికలలో పనిచేసే వాహనాల డ్రైవర్లు, క్లీనర్లకు కూడా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించేందుకు సంబంధించి ఫామ్-12 అందించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల పాత్రపై పూర్తి అవగాహన పెంపొందించుకుని ప్రణాళిక బద్ధంగా ఎన్నికల విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో భారీ చేరికలు

- నేరేడుచర్ల జెడ్పీటీసీ కాంగ్రెస్‌లో చేరిక





**నేరేడుచర్ల,అక్టోబర్31,మనంన్యూస్:** నేరేడుచర్ల మండలంలో బీఆర్‌ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మంగళవారం నేరేడుచర్ల జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గత కొంతకాలంగా మండలంలో జరుగుతున్న పరిణామాలు మమ్మలను తీవ్ర మనస్థాపానికి గురి చేశాయని పార్టీలో ఇమడలేకనే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తమ రాజీనామా లేఖను జిల్లా అధ్యక్షులు ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు.

హుజూర్‌నగర్‌లో... మండల పరిధిలోని శ్రీనివాస్‌పురం, గరిడేపల్లి మండలం మంగాపురం గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.

## నిరుద్యోగులను మోసం చేసిన పార్టీ బిఆర్ఎస్



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 31 మనం న్యూస్:** రాష్ట్రంలోని నిరుద్యోగులను మోసం చేసిన పార్టీ బిఆర్ఎస్ అని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. మంగళవారం సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు ఆయన సమక్షంలో బిఎస్పీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... రెడ్డి నాయకుల పాలనలో ఉండలేక బహుజన బిడ్డనైన తనకు మద్దతుగా వందలాదిగా పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాష్ట్రంలో అధిక శాతం ఉన్న బహుజనులకు రాజ్యాధికారం రాకుండా అగ్రకులాల నాయకులు అడ్డుకుంటున్నారని, రాజ్యాధికారం మన హక్కు అని, దానిని చేజిక్కించుకునేలా ప్రజలు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి బహుజనులను ఎంత అవమాన పరిచారో ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. పార్టీలో కానిస్టేబుల్ అభ్యర్థులు, ఆత్మకూర్ ఎస్ మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పలువురు పార్టీ కండువ కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ధరావత్ లింగానాయక్, మీర్ అక్బర్, బాణాల విజయ్, చాంద్ పాషా, ఎలిజిబెత్, ఉమేష్, నాగరాజు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్31(మనం న్యూస్):** రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని సంతలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిచిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెబుతరన్నారు.అటు దేశంలో ఇటు తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధిరాకంలోకి వస్తే అన్ని విధాలా అభివద్ధి జరుగుతుందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు బీజేపీ పార్టీకి ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, కూర శంకర్, మేడబోయిన యాదగిరి, కడియం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ 39వ వర్ధంతి




**నాగారం, అక్టోబర్31(మనం న్యూస్):** ఇందిరా గాంధీ 39వ వర్ధంతిని నాగారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి ఉక్కు మహిళ భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ 39వ వర్ధంతి సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యల్మకంటి సోమయ్య ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కొండగడుపుల ప్రవీణ్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాతి వీరమల్లు, కన్నెబోయిన వెంకటబిక్షం, కడారి సోమయ్య, బిక్కి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ వలి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయి, మండల అధ్యక్షుడు విజయ్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు జేరిపోతుల సంపత్, కొండ వేణు, షేక్ హుస్సేన్, షేక పాష, అక్బర పాష, షాబాన్, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి



**తిరుమలగిరి, అక్టోబర్31(మనం న్యూస్):** మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ గరిబీ హటావో నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేశారని భారత దేశంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అందరి చేత అమ్మా నీ పిలిపించుకున్న ఉక్కు మహిళ అని కోనియాడారు.తన చివరి రక్త బొట్టు వరకు దేశ అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ప్రజాప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షుడు, విద్యార్థి యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యం



**సూర్యాపేట, అక్టోబర్31(మనం న్యూస్):** అటు దేశంలో ఇటు తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధిరాకంలోకి వస్తే అన్ని విధాలా అభివృద్ధి జరుగుతుందని సూర్యాపేట బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్ధి సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిదేళ్ల తంగేళ్లగూడెం చెట్ల ముకుందాపురం, మల్కాపురం గ్రామంలో 2014 అధికారంలోకి రాకముందు సీఎం కేసీఆర్ మంత్రి జగదీష్‌రెడ్డి మీ గ్రామానికి ఏహామీలు ఇచ్చాడు మీరు ఒక్కసారి గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆంధ్ర ఉద్యోగులు ఆంధ్ర ప్రాంతానికి వెళ్లిన తర్వాత లక్ష ఉద్యోగాలు ఖాళీలు ఏర్పడతాయని సీఎం కేసీఆర్ చెప్పిన మాటను మీరు గుర్తు చేసుకోవాలని అన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత టీఎస్పీఎస్సీ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాల నోటిషకేషన్ వేసిందో మీ గ్రామంలో ఉన్న నిరుద్యోగ యువకులకు తెలిసే ఉంటుంది. ప్రశ్నపత్రాలను లీక్ చేసిన దుర్మార్గమైన ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రభుత్వమన్నారు. అమాయక ప్రజలను మోసం చేయడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో ఓట్లను అడగడానికి మీగ్రామానికి వస్తున్నారు. దళిత బంధు, బీసీ బంధు, గిరిజన బంధు లాంటి పథకాలు గ్రామంలో ఉన్న టీఆర్ఎస్ నాయకులకే వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ పక్షపాతం వచ్చిన పార్టీలాగా మారిపోయింది. ఒకరు లేపితేగానే లేసే పరిస్థితి ఆపార్టీకి లేదన్నారు. వట్టే జానయ్య మంత్రి జగదీష్‌రెడ్డి, రాంరెడ్డి దామోదర్‌రెడ్డి వీరందరూ ఆలీబాబా 40 దొంగలు అయ్యారన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోకాల రాములు, మండల ఇంఛార్జి పొకల వెంకటేశ్వర్లు, గజ్జెల వెంకట్‌రెడ్డి, రమణరెడ్డి, రంగినేని విజయ్‌కుమార్, తాలేపల్లి మధు, శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోని స్థితిలో కేసిఆర్ ప్రభుత్వం ఉంది: సంకినేని

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 31 మనం న్యూస్:** రైతులను ఆదుకోలేని స్థితిలో సిఎం కేసిఆర్ ప్రభుత్వం ఉందని, ఏకకాలంలో రైతులకు రూ. లక్ష మాఫి చేయలేకపోయిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్లు విమర్శించారు. మంగళవారం పెన్‌పహాడ్ మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రజా సంగ్రామ యాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే కాక కాంగ్రెస్ ప్రభుత్వంలో సైతం రైతులపై చిత్తశుద్ధిలేదని, రైతుబంధు పేరుతో రైతులను నట్టేట ముంచుతున్నారని, పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వలే దని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎరువులు, విత్తనాలపె సబ్సిడీని ఎత్తివేసిందని, బీసీల ఓట్ల కోసమే బీసీ బంధును ఎన్నికల ముందు పథకాన్ని ప్రవేశపెట్టిందని,కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు గ్యారేంటిలేని



పథకాలతో ఓట్లు అడుగుతున్నారని, వేల కోట్ల రూపాయాలు కేంద్ర ప్రభుత్వం రాష్టానికి సంక్షేమం పేరుతో నిధులను మంజురు చేసిందని, గ్రామాలలో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వమే నిధులను ఇస్తుందని తెలిపారు. ఓటు అనే ఆయుధంతో ఒక్కసారి అవకాశం తనకు ఇవ్వాలని నియోజకవర్గంలోని అక్రమాలు, అవినీతి నాయకుల పడతం పడతానని, ఎన్నో ఏళ్లుగా ప్రజాక్షేత్రంలో అన్ని విధాలు అభాగ్యులు, పేదబడుగుబలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటు వారి సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న తనకు ఓటు వేసి గెలిపిస్తే ఉచిత విద్య, వైద్యం, రై తులకు ఎకరాకు రెండు బస్తాల యూరియా, కాంప్లెక్స్ ఎరువులు ఉచితంగా అందజే స్తామని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు రెండు నాణానికి బొమ్మబొరుసు వంటివని అన్నారు. అనంతరం పట్టణంలోని 12వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పలువురికి బిజెపి కండువ కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## చేసినవి ప్రజలకు చెప్పడానికి బీఆర్ఎస్‌కు వంద ఉంటే.. కాంగ్రెస్‌కు ఏమి లేదు

### బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.

**కోదాడ,అక్టోబర్ 32మనం న్యూస్:** తెలంగాణకు బీఆర్ఎస్సే కరెక్ట్ పార్టీ అని,తెలంగాణకు ముఖ్యమంత్రి కేసీఆరే శ్రీరామ రక్షా అని కోదాడ శాసనసభ్యులు బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు,కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ....రాబోయే ఎన్నికల్లో యుద్ధానికి బీఆర్ఎస్ సైనికులు సన్నద్ధం కావాలి అని పిలుపునిచ్చారు.కెసిఆర్ కు వ్యతిరేకంగా ఏకమవుతున్న శత్రువుల నాటకాలకు రాబోయే 30 రోజుల పాటు నిరంతరం ప్రజాక్షేత్రం లో బీఆర్ఎస్ సైనికులు తిప్పి కొట్టాలి అని పిలుపు నిచ్చారు.గడప గడపకు మ్యానిఫెస్టోను చేర్చే బాధ్యత బీఆర్ఎస్ శ్రేణులదే అన్నారు.కాంగ్రెస్ హామీలు నీటిమూటలే అన్న ఎమ్మెల్యే,మ్యానిఫెస్టోను నూటికి నూరు శాతం అమలు చేసిన ఘనత దేశంలో బీఆర్ఎస్ పార్టీ ది మాత్రమే అన్నారు.చేసినవి ప్రజలకు చెప్పడానికి బీఆర్ఎస్ కు వంద ఉంటే.. చెప్పుకోవడానికి కాంగ్రెస్ కు ఏమి లేదు అన్నారు.మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే అన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 14 ఏండ్లపాటు ఉద్యమించి,



కేంద్రంతో కొట్లాడి సాధించుకొన్న తెలంగాణను ఈ పదేండ్లలో సాగు,తాగునీరు,మౌలిక వసతులు, సబ్బండ వర్గాల అభివృద్ధి,యువతకు ఉద్యోగావ కాశాలు, దేశంలోనే మిన్నగా ఐటీ అభివృద్ధి,రైతుల సర్వతోముఖాభివృద్ధి,మహిళాభ్యున్నతి,గ్రామాలు,పట్ట ణాల అభివృద్ధి ఇలా ఏ రంగం చూసిన అభివృద్ధిలో ముందుకుపోతున్న తీరు స్పష్టంగా కనిపిస్తున్న దన్నారు. ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.ఈ అభివృద్ధి పరుగులు ఆగకుం డా ఉండాలంటే.. అందరూ ఆశించిన బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుకోవాల ంటే ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చి,కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడం ఒక్కటే మార్గం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీలు నీటిమూటలేనని,వారికి మాటలు తప్ప చేతలు తెలియవని ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోను,చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల ను ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు వివరించాలని కోరారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజల ఆశలకు అనుగుణంగా ఉందన్నారు.ఇప్పటికే రైతుబీమా తరహాలో బీమా సౌకర్యం కల్పిస్తుండగా ఇకనుంచి తెల్లరేషన్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరికీ ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రూ.5లక్షల బీమా అందిస్తానని ప్రకటించారన్నారు.రూ.400లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు సౌభాగ్యలక్ష్మి కింద రూ.3వేలు, రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం,రైతుబంధు రూ.16వేలు, ఆసరా పెన్షన్లు పెంపు వంటి వినూత్న పథకాలు ప్రకటించారని,బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఆ పథకాలన్నీ అమలుచేసే సత్తా ముఖ్యమంత్రి కేసీఆర్‌కే ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ లు వారి పరిపాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు అమలుచేయడంలేదంటూ ప్రశ్నించారు. ఇప్పటికే కర్నాటకలో విద్యుత్ సరఫరా లేక రైతులు రోడ్డెక్కు తున్నారని ఆ విషయాన్ని ప్రజలు గమనించాలన్నా రు. అలవకాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారంటూ ఆరోపించారు. దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మరోసారి అధికారంలోకి తీసుకువచ్చేం దుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు,మండల సమన్వయ కమిటీ సభ్యులు, పట్టణ పార్టీ అధ్యక్షులు,పట్టణ ముఖ్య నాయకులు, మండల ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేయాలి:అడిషనల్ కలెక్టర్ ప్రియాంక



**కోదాడ,అక్టోబర్ 31మనం న్యూస్:** ఈనెల నవంబర్ లో జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రియాంక అన్నారు.మంగళవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రియాంక పాల్గొని మాట్లాడుతూ ఈ సార్వత్రిక ఎన్నికలలో అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు ముందుగానే తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా సక్రమంగా నిర్వర్తించాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్వో సూర్యనారాయణ,మండల స్పెషల్ ఆఫీసర్లు తాసిల్దార్‌లు,ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్,సెక్టోల్ ఆఫీసర్స్,పంచాయతీ సెక్రెటరీలు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మేకల వెంకట్ ఆర్థిక సాయం ఐదువేలు

**త్రిపురారం అక్టోబర్ 31 మనం న్యూస్:** త్రిపురారం మండలం దుగ్గేపల్లి గ్రామంలో మేకల శ్యాంసుందర్ (EX సర్పంచ్) కుమారుడు వెంకట్ ,ముప్ప రపు సైదాచారి & రాధ కూతురుకి ఆరోగ్య పరంగ ఇబ్బంది అని, హాస్పిట ల్‌కి వెళ్ళడానికి సహాయం చేయండి, అని వెంకట్‌కి వాళ్ళు ఫోన్ చేయడంతో



వెంటనే వాళ్ళు కిరాయికి ఉంటున్నా ఇంటికి వెళ్ళి వారిని కలిసి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం వారికి 5000 రూపాయల ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేష్, సూర్య,జగన్, కోటేష్, జానీ పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**మనం న్యూస్ నాంపల్లి:** నిన్న వడపల్లి గ్రామంలో బచ్చనబోని భిక్షమయ్య అనే వ్యక్తిని ఎద్దు తొక్కడంతో కాలు పూర్తిగా విరగడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం గ్రామ సర్పంచి బుష్పాక లీల ప్రియ నాగేష్



ద్వారా పదివేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వట్టి కోటి సుధాకర్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జట్టగోని శ్రీశైలం, యాదవ విద్యావంతుల ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి చాపల యాదయ్య యాదవ్, జలల వెంకటయ్య యాదవ్, ఉడుత జంగయ్య యాదవ్, కెరటి అంజి యాదవ్ గార్లు పాల్గొనడం జరిగింది.

# చంద్రబాబు నాయుడుకు బెయిల్ రావడంతో టిడిపి ఆధ్వర్యంలో సంబరాలు

## -చివరికి న్యాయమే గెలిచింది: ఎల్వి యాదవ్



**నల్గొండ- అక్టోబర్ 31 (మనం ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బెయిల్ మంజూరు కావడంతో తెలుగుదేశం పార్టీ నాయకులూ ఆనందంతో మంగళవారం నల్గొండ నియోజకవర్గ ఇంచార్జి ఎల్.వి.యాదవ్ ఆధ్వర్యంలో బాంబులు పేల్చి, స్వీట్లు తినిపించుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి తుమ్మల మధుసూదన్ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డి లు హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి తుమ్మల మధుసూదన్ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డి, నల్గొండ నియోజకవర్గ ఇంచార్జి ఎల్.వి.యాదవ్ లు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసు లో చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబు నాయుడు న్యాయస్థానం బెయిల్ ఇవ్వడం సంతోషకరమన్నారు. ఏ ఒక్క ఆధారం లేకుండా చంద్రబాబు నాయుడు గారిని అక్రమ అరెస్ట్ చేశారని 53 రోజులుగా పోలీసులు అక్రమంగా నిర్బంధించి కక్షపూరితంగానే ఈ కేసు పెట్టారన్న విషయం ప్రజలందిరికీ తెలుసన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎంత కుట్రపూరితంగా వ్యవహరించినా ఈరోజు న్యాయం గెలిచింది నిజం గెలిచింది, ఏ తప్పు చేయనటువంటి మా నారా చంద్రబాబు నాయుడు గారికి హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది ఎప్పటికీ న్యాయమే గెలుస్తుందని మరోసారి రుజువయింది. న్యాయాన్ని ఎక్కువ రోజులు బందించలేరన్నారు. న్యాస్థానాలు కూడా నిజాలు పరిశీలించి సరైన తీర్పు ఇవ్వడంతో న్యాస్థానాల చర్యలను హర్షిస్తున్నామని తెలిపారు. ఎంతమంది ఎన్ని కుటిల ప్రయోగాలు చేసిన అభివృద్ధిని ఆపడం, ప్రజా శ్రేయస్సు కోరే నాయకుడిని నిర్బంధిచడం కొద్ది రోజుల ఆనందమే అని అన్నారు. ప్రజలు త్వరలోనే శాడిస్టు జగన్మోహన్ రెడ్డి పరిపాలన అంతం చేసే రోజు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, నల్గొండ పార్లమెంట్ అధికారప్రతినిధి కూరెళ్ల విజయ్ కుమార్, నల్గొండ పార్లమెంట్ కార్యనిర్వాహకకార్యదర్శి ఆకునూరి సత్యనారాయణ, నల్గొండ పార్లమెంట్ కార్యదర్శి ఎం.కె.ఐ.సిద్దిక్, నాయకులూ పాలడుగు నాగరాజు,గోగుల నాగరాజు,తేలు రవి,వేములపల్లి బేబీ రాణి, మహేశ్వరం గోపాల్,గోవింద్ బాలరాజు, జంపాల చంద్రశేఖర్,దేప మోహన్ రెడ్డి, కాంచనపల్లి క్రాంతికుమార్, కూరపాటి కిషోర్, గంగాధర్ స్వరాజ్, గుత్తా శంకర్ రెడ్డి, భూతం వెంకటయ్య, కొండా జాఫర్, తోట నాగరాజు, అరెల్ల కొండలు పాల్గొన్నారు.

# లక్ష మెజార్టీ లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలి:పైళ్ళ శేఖర్‌రెడ్డి



**భూదాన్ పోచంపల్లి,అక్టోబర్31(మనం న్యూస్):**-మండల పరిధిలోని మెహర్ నగర్ గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఇంటింటికి ప్రచారం కొనసాగించారు, అనంతరం వారు మాట్లాడుతూ లక్ష మెజార్టీ లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలి అంటే కేసీఆర్ ప్రభుత్వం వం ాం క సా రి అధికారంలోకి రావాలని అన్నారు, ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, బీఅర్ఎస్ జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చిలువేరు బాలనరసింహ, మెహన్ నగర్ గ్రామ సర్పంచ్ సీర్పంగి స్వాతి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద నిర్మూలనకై కృషి చేసిన ధీరవనిత ఇందిరాగాంధీ



## - ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు

**మనం మోత్కూర్:** మోత్కూర్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొనతం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకై కృషి చేసిన భారత దేశపు మొదటి మహిళ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ అని అన్నారు. గరీబి హటావో అనే నినాదంతో దేశంలో నిరుపేద నిర్మూలనకు కృషిచేసిన ధీర వనిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగొని రామచంద్రు గౌడ్, ఓ బి సి విభాగం మండల అధ్యక్షుడు కారుపోతుల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు కొప్పుల కరుణాకర్ రెడ్డి,పన్నాల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వెంకట్ కారుపోతుల, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు అవిశెట్టి కిరణ్,పట్టురి అంజయ్య,అన్నెపు నర్సింహ,ఉయ్యాల అంజయ్య,మొరిగాల మహంకాలి, దామరోజు సోమలింగా చారి, వళ్ళందాసు నవీన్, షోషల్ మీడియా కో ఆర్డీనేటర్ బందెల రవి, నిమ్మల రమేష్, కూరేళ్ల నర్సింహ, గుండు రాజేష్,తొంట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ ఆఫీస్ త్రిపురారంలో ఎక్తా దివాస్ ప్రతిజ్ఞ



**అక్టోబర్ 31 మనం న్యూస్:** ఈరోజు ఎంపీడీఓ ఆఫీస్ త్రిపురారంలో ఎక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీఓ అలివేలు మంగమ్మలి సీనియర్ అసిస్టెంట్, టైపిస్ట్, ఎంపీడీఓ ఆఫీస్ సిబ్బంది కలకొండ శివ, మంజుల, మని, అలాగే ఉపాధి హామీ సిబ్బంది టెక్నికల్ అసిస్టెంట్ లు అలి, బాలరాజు, కృష్ణ, కంప్యూటర్ ఆపరేటర్స్ స్వప్న, అశోక్ పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ చిత్రపటానికి ఘన నివాళి




**మునుగోడు అక్టోబర్ 31(మనం న్యూస్):** మునుగోడు మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో భారత మొట్టమొదటి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మంగళవారం రోజున చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, ఎంపిటిసి భీమనపల్లి సైదులు, మండల అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్, బొడ్డు యాదయ్య, పట్టణ అధ్యక్షుడు యాసరని దినేష్, పగిళ్ల శ్రీనివాస్, పాలకూరి మహేష్, కుంభం చెన్నారెడ్డి, రాజా బిస ముత్తయ్య, భాస్కర్, రేవెల్లి సైదులు, పందుల ఉదయ్, తీగల శశి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ రాష్ట్ర కోశాధికారిగా పేరబోయిన మహేందర్

**యాదగిరిగుట్ట అక్టోబర్ 31 (మనం న్యూస్)** అఖిలభారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర రెండవ మహాసభలు హైదరాబాదులోని హిమాయత్ నగర్ తేరాపంత్ భవన్ లో రెండు రోజులు జరిగాయి. ఈ మహాసభలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ప్రాంతానికి చెందిన పేరబొయిన మహేందర్ రాష్ట్ర కోశాధికారిగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలో యువకులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను గుర్తించి భవిష్యత్ కార్యాచరణగా ఎనిమిది తీర్మానాలు చేయడం జరిగింది అన్నారు. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించి ఉపాధి హక్కుల సాధన కొరకు కృషి చేస్తామని తెలిపారు.

# మృతుల కుటుంబాలకు అండగా నాంపల్లి జెడ్పీటీసీ ఏవి రెడ్డి



**మనం న్యూస్ నాంపల్లి:** నాంపల్లి మండలంలోని గానుగుపల్లి గ్రామానికి చెందిన ఆకులపల్లి రాములు గత మూడు రోజుల క్రితం మృతి చెందినట్లుగా ,అలాగే మండలంలోని బండ తిమ్మాపురం గ్రామ పంచాయతీకి చెందిన పాటిమిదిగూడెం గ్రామ వాసి బోదాసు సురేష్ మృతి చెందినట్లు విషయం తెలుసుకున్న లినాంపల్లి మండల జెడ్పీటీసీ ఏవి రెడ్డి గలి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోదైర్యం కల్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు చెరో రూ.10వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కె అబ్బాస్ ,సుంకిశాల సర్పంచ్ బాసిపాక రాములు, గానుగుపల్లి సర్పంచ్ కారింగు హోలియా నరసింహ, మెళ్ళవాయి సర్పంచ్ మై వమ్మ నారాయణ,సింగిల్ విండో మాజీ చైర్మన్ నక్క చంద్ర శేఖర్,త్రివేణి సంగమం సొసైటీ అద్యక్షులు ఈద శేఖర్, బండ తిమ్మాపురం గ్రామ శాఖ అధ్యక్షులు రాజమల్లు, గుండెబోయిన కొండల్ యాదవ్, యూత్ అధ్యక్షులు నాగరాజు, నరసింహ, ఈదయ్య, పాక వెంకటయ్య, యాదయ్య ,రాజు, శివ రవితేజ, భోదాసు ఈదయ, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పిటిసి పుట్టినరోజు సందర్భంగా ఆసరా ఫౌండేషన్ గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ



**మనం న్యూస్ నాంపల్లి:** నాంపల్లి అక్టోబర్ 31:మండల కేంద్రంలో ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో PHCలో సంస్థాన్ నారాయణపురం మాజీ జడ్పీటీసీ ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివ శంకర్ పుట్టినరోజు సందర్భంగా డాక్టర్ సయ్యద్ ఇక్బాల్ చేతుల మీదుగా గర్భిణి స్త్రీలకు పండ్లు పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దామెర ఉత్తరయ్య,దాసరి లక్ష్మణ్,ఉగ్గపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు



**చండూర్-అక్టోబర్ 31( మనం న్యూస్):** మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ గారి 39వ వర్ధంతిని చండూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ సాయి దుర్గ కమర్షియల్ కాంప్లెక్స్ నందు ఆ మహనీయురాలికి చండూరు మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చండూరు మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్ సాగర్ స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గురించి మరియు వారు చేసిన సేవలను స్మరించుకోవడం జరిగింది. అలాగే శ్రీమతి ఇందిరా గాంధీ గారు ఒక ఆడబిడ్డ అయ్యుండి ఉక్కు మహిళగా దేశానికి ఎంతో సేవ చేశారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గండూరి నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి పన్నాల లింగయ్య, నియోజకవర్గ ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇరిగి శంకర్, పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షులు సైదులు, సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు కట్ట అంజయ్య, సర్వేషాచారి, కర్నాటి యాదయ్య, సంగేపు సురేష్, గుంటి మధు, మల్తుర్కర్ దేవా, బొమ్మ కంటి శేఖర్, వేంపాటి సంతోష్, కల్లెట్ల రాజు, ఎర్రజల్ల నాగేంద్ర, కల్లెట్ల నాగరాజు, బుచ్చల ప్రవీణ్, పన్నాల శ్యామ్, బొమ్మకంటి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలవడం ఖాయం: బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం



**భూదాన్ పోచంపల్లి,అక్టోబర్ 31(మనం న్యూస్):-** వచ్చే ఎన్నికల్లో కుంభ అనిల్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశం అన్నారు, మున్సిపల్ కేంద్రంలో ఆరు ఏడు వార్డులలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలలో కేసీఆర్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, కాంగ్రెస్ నాయకులు గుడిగంటి రమేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు జినుకల కుమార్, గ్యార సందీప్ కుమార్,చేరాల సుధీర్,బిట్ల గణేష్,పెంట నవీన్,చేరాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 47వ వార్డులో ఎమ్మెల్యే సతీమణి రమాదేవి ప్రచారం

### - హాజరైన వార్డు ఇంచార్జ్ సింగం రామ్మోహన్



**నల్గొండ అక్టోబర్ 31 (మనం న్యూస్)** ప్రదాత మన కంచర్ల భూపాల్ రెడ్డి సతీమణి కంచర్ల రమాదేవి వార్డు నెంబర్ 47 నందు విస్తృతంగా ప్రచారం చేసినారు మన నల్లగొండ లో ఐటి హబ్బు మెడికల్ కాలేజీ ఎన్జీ కాలేజీ నూతన భవనం మరియు మర్రిగూడ జంక్షన్ నుంచి క్లాక్ టవర్ సెంటర్ మిర్యాలగూడ రోడ్ దేవరకొండ రోడ్డు రోడ్డు వైడని చేసి సెంట్రల్ లైటింగ్ పెట్టి జంక్షన్ల అభివృద్ధి పార్కుల అభివృద్ధి నల్లగొండను నందనవనంగా తీర్చిదిద్దినారని మరొకసారి కంచర్ల భూపాల్ రెడ్డి గారిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ అభివృద్ధి కుంటు పడకుండా నల్లగొండ నలు దిశల అభివృద్ధి చేస్తాడని గత 60 సంవత్సరాల పాలకులు చేసింది శూన్యమని కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అందులో అందరూ ముఖ్యమంత్రులే వారి కుర్చీలాటే కానీ నల్లగొండ అభివృద్ధి మాటే మరిచిపోతారని ఈ సందర్భంగా ఓటర్లకు విన్నవించుకున్నారు. ఏ ఇంటి ముందుకు పోయినా వారు మేము టిఆర్ఎస్ పార్టీ నే రావాలి వస్తే నల్లగొండల నాలుగు దిశల అభివృద్ధి జరుగుతుందని వేరే పార్టీలు వస్తే సీఎం సీటుకు కొమ్ములాటే తప్ప నల్లగొండ అభివృద్ధి మీద ధ్యాస పెట్టరని ఓటరు మహాశయులు ముక్తకంఠంతో విన్నవించుకుంటున్నారు. ఈ సందర్భంగా వార్డు నెంబర్ 47 ఇంచార్జి సింగం రామ్మోహన్, వీరారెడ్డి చక్రపాణి సింగం లక్ష్మి, చకిలం సంధ్యారాణి, కంచర్ల విజయ,లక్ష్మమ్మ, సుగుణ, ధనలక్ష్మి విజయమ్మ పాల్గొన్నారు.

# నకిరేకల్‌లో వేముల వీరేశం విజయం ఖాయమైంది

### -మాజీ డిప్యూటి చైర్మన్ నేతి విద్యాసాగర్
### - కాంగ్రెస్ పార్టీలో చేరి మొదటి సారి నకిరేకల్ వచ్చిన మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి, ఎంపిపి శ్రీదేవి గంగాధర్లకు స్వాగతం పలికిన వేముల
### - ప్రసంగంతో ఉర్రూతలూగించిన నాయకులు
### - ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పై విమర్శలు చేసిన ఎంపీపీ దంపతులు
### - కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం వెంటే మేమంటూ యువత మద్దతు

**నకిరేకల్, నవంబర్ 01,(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో చేరి మొట్టమొదటిగా నకిరేకల్ నియోజకవర్గనికి విచ్చేసిన శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ మరియు బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావుకి నకిరేకల్ పట్టణంలోని బైపాస్ రోడ్డు నుండి, మెయిన్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికిన నకిరేకల్



నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం, కోమటిరెడ్డి మెహన్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు. అనంతరం నేతి విద్యాసాగర్ మాట్లాడు తూ... ఈ నియెజకవర్గంలో 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ ని కాపాడుకుంటు వచ్చింది నేనే అని అన్నారు.నేను ఏ యొక్క కార్యకర్తను కూడ ఇబ్బందులు పెట్టలేదు అని,నీకు ఎమ్మెల్యే గా 2009 లో టిక్కెట్ ఇప్పించింది నేనే అని మరిచిపోయి,వాడు, వీడు అని నీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నావు.నీ గురించి మాట్లాడడం కూడ నాకు విలువ తక్కువ అని విమర్శించారు.నువ్వు నీ ఆఫీసులో ఏమి పని చేస్తావో అందరికి తెలుసు, త్వరలో వాళ్లే నీకు సరైన బుద్ధి చెప్పుతారు.నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ ఇవ్వాలి అని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గం మెత్తం అభివృద్ధి చేసుకుందాం అని తెలిపారు.అనంతరం వేముల వీరేశం మాట్లాడుతూ...ఈ రోజు కాంగ్రెస్ కండువా కప్పుకొని వచ్చిన వారికి ఘన స్వాగతం పలికారు.ఈ ప్రాంత రాజకీయ ఉద్భుతుడు,ఎన్నో ఉద్యమాలు చేసి కాంగ్రెస్ జెండాను బ్రతికించిన నాయకుడు నేతి విద్యా సాగర్ అని పేర్కొన్నారు. సాగర్,గంగాధర్ చేరికతో ఇక్కడ వార్ వన్ సైడ్ అయింది అని,రేపటి నుంచి రామన్నపేట, చిట్యాల, నార్కట్ పల్లి మండలాల్లో బిఆర్ఎస్ పార్టీ ఊడుచుక పోతుంది అని వ్యాఖ్యానించారు.ప్రజా ప్రతినిధులకు చట్టసభలు అంటే గౌరవం ఉండాలి అని,మేము మాట్లాడటం తలచుకుంటే నీకంటే ఎక్కువ మాట్లాడు తాం అని గుర్తుచేశారు.పదే పదే ఈ కేసులు,ఆ కేసులు అని మాట్లాడుతున్నావు ఈ కేసులలో నా పేరు ఉంటే నేను పోటీ నుండి తప్పుకుంటా, మరి నీకు దమ్ముందా చెప్పు అని సవాలు విసిరారు.ఇక నుంచి నోటికి వచ్చినట్టు మాట్లాడితే ఊరుకోము అని హెచ్చరించారు.ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని, కోమటిరెడ్డి బ్రదర్స్ సహకారంతో బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు, అయిటిపాముల లిఫ్ట్ ను పూర్తి చేసుకోని,నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందమని తెలిపారు.సోనియా గాంధీ ప్రవేశపెట్టిన వారు గ్యారెంటీ స్కీమ్లను ప్రతి ఒక్కరికి తెలియజేయలని సూచించారు.అన్ని వర్గాల ప్రజలను బాధపెట్టిన ఈ ప్రభుత్వంని గద్దె దించుదాము అని,నవంబర్ 30 తారీఖు నాడు చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించవలసిందిగా మనవి చేశారు.ఈ కార్యక్రమంలో కట్టంగూరు ఎంపీపీ జెల్లా ముత్తిలింగం,నాయకులు నకిరేకంటి ఏసుపాదం, పన్నాల రంమ్మ పన్నాల రాఘవరెడ్డి, సకినాల రవి, గాజుల సకన్య, బోళ్ల వెంకట్‌రెడ్డి, యాసా కరుణాకరర్‌రెడ్డి,లింగాల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే దమ్ము లేక హత్య రాజకీయాలకు తెర లేపుతున్న కాంగ్రెస్ పార్టీ

### - మండల పార్టీ అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్

**మనం మోత్కూర్** బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే దమ్ము లేక కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలకు తెర లేపుతున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ మంగళవారం విలేకరుల సమావేశంలో అన్నారు ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సోమవారం మెదక్ పార్లమెంటు సభ్యుడు దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని రాజకీయం గా ఎదుర్కునే దమ్ము లేక కత్తి తో పొడిచి హత్య చేయాలని చూశారని,కాంగ్రెస్ పార్టీ దమ్ముంటే ప్రజా క్షేత్రంలో తేల్చుకోవాలే తప్ప హత్య రాజకీయాలు చేసి గెలవాలి అనుకోవడం చేతగణితనానికి నిదర్శనమని అన్నారు రేపు జరుగబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చెయ్యడానికి సిద్ధంగా ఉన్నారని, తెలంగాణను ప్రజా స్వామ్యయుతంగా ఉండే విదంగా మరొక్కసారి బిఆర్ఎస్‌కె పట్టం కట్టి కేసీఆర్ ను సీఎం గా చూడలనుకుంటున్నారని తెలంగాణ ప్రజలు నిర్ణయించుకున్నారని అన్నారు ఎవరెన్ని కుట్రలు పన్నిన పచ్చని రాష్ట్రంలో చిచ్చు పెట్టాలనుకున్న తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ



ని పాతాళంలోకి తొక్కడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని ప్రజా క్షేత్రంలో కొట్లాడాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల రైతు బంధు సమితి అధ్యక్షులు కొండ సోమల్లు, ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి అనిల్, జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, మాజీ ఎంపీటీసీ పానుగుళ్ల విష్ణుమూర్తి, పనుకబండ సర్పంచ్ బత్తిని తిరుమలేష్, మూషిపట్ల గ్రామశాఖ అధ్యక్షుడు నేర్లకండి మచ్చగిరి, యూత్ మండల ప్రధాన కార్యదర్శి దనుంజయ్, యూత్ నాయకులు గుగ్గిళ్ల క్రిష్ణా, మచ్చగిరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వ సభకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు

**చింతపల్లి అక్టోబర్ 31 (మనం న్యూస్):** దేవరకొండలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వ సభకు మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి జెడ్పిటిసి సభ్యురాలు ప్రవీణ అధ్యక్షతన నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలోనీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్



కృషి చేయడం అభినందనియమన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందించడానికి కృషి చేస్తున్నామన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గుండాల దిష్టిబొమ్మల దగ్ధం



**నాగార్జునసాగర్ అక్టోబర్ 31 మనం న్యూస్:**కబర్దార్ కాంగ్రెస్ గుండాల్లారా ఎన్నికల ప్రచారంలో భాగంగా నిన్న దుబ్బాక నియోజకవర్గం లో మెదక్ ఎంపీ మరియు దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై జరిగిన హత్యాయత్నానికి నిరసనగా ఈరోజు నందికొండ మున్సిపాలిటీలో ఐదవ వార్డు కౌన్సిలర్ హీరేఖర్ రమేష్జి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని కాంగ్రెస్ గుండాలను ఎన్నికల్లో వాడుకుంటూ ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తుంది. ఇలాంటి గుండాలను, కాంగ్రెస్ పార్టీ నీ తెలంగాణ ప్రజలు తిప్పికొట్టుటకు మరియు కెసిఆర్ ప్రభుత్వాన్ని కి మద్దతు తెలుపుటకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు నిమ్మల ఇందిరా గౌడ్, ఆదాసు నాగరాణి విక్రమ్, విఆర్ఎస్ నాయకులు చంద్రమౌళి నాయక్, నకిరేకంటి సైదులు, చాంద్ పాషా, పిట్ట సైదులు, వీరయ్య, కోడా కోదండ, శ్యాము, రమణ, రిటైర్డ్ డిపిఓ రామ్మోహన్ రాజు, లక్ష్మణ్ నాయక్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 6 వేల కోట్లతో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు..!

**– యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్టు..!**

**– ప్రాసెసింగ్ యూనిట్ తో పాటు సీఎం ఎదుట పలు ప్రతిపాదనలు..!**

**– ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు**



**మిర్యాలగూడ అక్టోబర్ 31 (మనం న్యూస్)** : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమ ఆకాంక్షలక నుగుణంగా పాలన సాగుతోందని రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి మరోసారి గెలిపించేందుకు ముందుకు వస్తున్న ప్రజలకు పాదాభి వందనమని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. మంగళవారం ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన ప్రసంగించారు. సీఎం కేసీఆర్ సహకారంతో మిర్యాలగూడ నియోజకవర్గంలో సుమారు రూ. 6 వేల కోట్లతో సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం ఎన్నికల మేనిఫెస్టో అద్భుతంగా ఉందన్నారు. ఇప్పటికే రైతుబంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్ ఇచ్చిన సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రగతికి మరింత కృషి చేస్తారన్నారు. సీఎం కేసీఆర్ మార్గదర్శనంలో వ్యవసాయం పండుగల మారిందన్నారు. నియోజకవర్గంలో రైతుబంధు కింద 707 కోట్లు ఇవ్వగా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు రూ. సుమారు రూ. 625 కోట్లు సాంక్షన్ కాగా పనులు జరుగుతున్నట్లు తెలిపారు. 2014 వరకు విపక్షాల కబంధ హస్తాల్లో ఉన్న మిర్యాలగూడ నియోజకవర్గం అప్పటి అభివృద్ధి, ఈరోజు జరిగిన అభివృద్ధి గుర్తించాలన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద రూ. 30 వేల కోట్లతో దేశంలోని అతిపెద్ద యాదాద్రి థర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్ ప్రాజెక్టు చేపట్టిన సీఎం కేసీఆర్ కు రుణపడి ఉండాలని కోరారు. రైస్ బౌల్ గా గుర్తింపు పొందిన మిర్యాలగూడ లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, ఐటి హబ్, మెడికల్ కళాశాల, వెటర్నరీ, పాలిటెక్నిక్, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ బాలికల కాలేజీలను ఏర్పాటు చేయాలని సీఎంను ఆయన కోరారు. అదేవిధంగా పాత బస్టాండ్ లో చిరు వ్యాపారం చేసుకుంటున్న వారికి ఎన్ఎస్పి క్వార్టర్స్‌కు పట్టాలను ఇవ్వాలని కోరారు. సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలను తీసుకువచ్చి సాగునీటి ఇబ్బందులను తొలగిస్తామన్నారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్ లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో రవీంద్ర భారతికి రూ. 50 లక్షలు ఇచ్చి చేతులెత్తేసిన దశలో బీఆర్ఎస్ ప్రభుత్వం 6.05 కోట్లతో ఆ నిర్మాణ పనులను పూర్తి చేసిందన్నారు. అడవిదేవులపల్లిలో ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలని మరో రూ. 200 కోట్లు ఇస్తే మిగిలి ఉన్న 15 శాతం రోడ్లు ఇతర నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు.

# వలిగొండలో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి



**వలిగొండ, అక్టోబర్ 31 (మనం న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా దేశానికి ఎన్నో సేవలు అందించాలని ఆమె సేవలు మరి పోలేనివని ఆయన గుర్తు చేశారు. గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిన ఘనత కూడా అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ అని ఆయన అన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, వలిగొండ మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, నాయకులు గరిసె రవి, సతీష్ బత్తిని లింగయ్య, కాసుల వెంకన్న కొండూరు, సాయి బత్తిని నాగేష్, బద్దం సంజీవరెడ్డి, పాలకూర వెంకటేశం, దండ మల్లికార్జున్, మారగోని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కోమటి గూడెం గ్రామంలో జై వీరారెడ్డి సమీక్షంలో 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**అక్టోబర్ 31 మనం న్యూస్:** నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం కంపసాగర్ గ్రామ కోమటిగూడెంకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూకల ఉపేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో కొండ భాస్కర్, ఎంపిటిసి మట్టయ్య, మండల నాయకులు నంద్యాల రంగారెడ్డి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి సమక్షంలో చేరిన టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉప సర్పంచ్ వల్లపు సైదులు యాదవ్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల గురువయ్యా యాదవ్, కోమటి గూడెం గ్రామంలో 50 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అర్వనబోయిన వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ గిరిధర్ రెడ్డి, గజ్జి మహేష్ యాదవ్, జోన్నలగడ్డ మదుకర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్‌తోనే ప్రగతి సాధ్యం: మాజీ సిఎల్పి నేత జానారెడ్డి



**చింతపల్లి అక్టోబర్ 31 (మనం న్యూస్):** మాజీ సీఎల్పీ నాయకులు కుందూరు జానా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, నేనావత్ బాలునాయక్, నేనావత్ కిషన్ నాయక్, దేవరకొండ నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా లెక్చరర్‌కు లైంగిక వేధింపులు

**– జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ను ఉద్యోగం నుండి తొలగించాలి**

**దామరచర్ల సెప్టెంబర్ 31(మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని సహచర ఉద్యోగస్తులపై కూడా లైంగిక వేధింపులు ఆగడం లేదని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్ వాపోయారు. మండల ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థి విద్యార్థులకు చదువు చెప్పే మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని లైంగికంగా వేధిస్తున్నారని ఇదే కళాశాల చెందిన ఇతని మీద ఇంటర్ బోర్డు కార్యదర్శికి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అతకుముందే హాలియా పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఈ ప్రిన్సిపల్ పై ఏఫ్ ఐ ఆర్ నమోదయిందన్నారు. ఈ ప్రిన్సిపాల్ చరిత్ర చూస్తే గతంలో కోదాడలో పనిచేసిన దగ్గర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా అక్కడ గిరిజన మహిళలు కూడా వేధింపులకు గురి చేస్తే అక్కడ ఆ లెక్చరర్ కుటుంబ సభ్యులు ఇతనిని కొట్టి పోలీస్ స్టేషన్లో కేసు చేస్తే ఇక్కడికి బదిలీ చేయడం జరిగిందన్నారు. పంపడం జరిగింది అన్నారు. మహిళలకు వేధింపులకు గురి చేస్తున్న ప్రభుత్వ ప్రిన్సిపాల్ ను తమ ఉద్యోగం నుండి తొలగించి మహిళలకు రక్షణ కల్పించాలని వీరన్న నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అజయ్, శివ, అఖిల్, రాకేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలి



**మనం మోత్కూర్ :** రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో మోత్కూర్ వ్యవసాయ మార్కెట్లో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ప్రత్యేక అధికారి పి.యాదయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి మద్దతు ధర ఏ గ్రేడ్, 2,203, బి గ్రేడ్ 2,183,ఉంటుందని రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు అనంతరం పొడిచేడు, బుజ్జిలాపురం, అనాజీపురం గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, ఏవో స్వప్న, మార్కెట్ సెక్రటరీ ఉమామహేశ్వర రావు, సూపర్వైజర్ శివకుమార్,సంఘ కార్యదర్శి వరలక్ష్మి, సందీప్ యాకూబ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**మనం న్యూస్ నాంపల్లి:** నాంపల్లి మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది వివరాలలో కెళ్తే తిరుమలగిరి గ్రామానికి చెందిన తోళ్ల మల్లయ్య (50) వ్యవసాయ పొలం సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చందడంతో మృతదేహా న్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు ఎస్సై లచ్చిరెడ్డి తెలియజేశారు.

# చంద్రబాబు విడుదలతో బాణాసంచా కాల్చి సంబరాలు



**మనం మోత్కూర్:** స్కిల్ డెవలప్మెంట్ కేసులో 52 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో మంగళవారం మోత్కూర్ టిడిపి నాయకులు అంబేద్కర్ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి సుదగాని పాండు,మండల పార్టీ అధ్యక్షుడు దామరోజు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు గోడిశాల శ్రీను, బీసీ సెల్ అధ్యక్షుడు కుక్కల యాదగిరి, తెలుగు యువత కార్యదర్శి సుదగాని ఆంజనేయులు,అధ్యక్షుడు బుషిపాక భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వేములకొండలో కుంభం తనయుడు, సోదరీమణి ఎన్నికల ప్రచారం





**వలిగొండ, అక్టోబర్ 31 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామంలో అనిల్ కుమార్ రెడ్డి తనయుడు కుంభం శ్రీరామ్ రెడ్డి, ఆయన సోదరిమని విజయలక్ష్మి గడపగడప ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను వారు ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల నమ్మకం కోల్పోయిందని ఇక ఎన్నికల్లో ఆ ప్రభుత్వాన్ని గద్దె దింపడం ఖాయమని వారన్నారు. రాష్ట్రంలో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకొని అధికారంలోకి రావడం ఖాయమని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇక బిఆర్ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని వారు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు అక్రమ సంపాదనకు అలవాటు పడి రాష్ట్ర ప్రజల అభివృద్ధిని మరిచారని వారు ఆరోపించారు. స్థానికుడైన అనిల్ కుమార్ రెడ్డిని ఆదరించి ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇక కెసిఆర్ ప్రజలకు ఎన్ని మాయ మాటలు చెప్పిన నమ్మే స్థితిలో లేరని ఇక ఆయన గద్దె దిగిపోవడం ఖాయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, వలిగొండ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, నాయకులు కాసుల వెంకన్న, కొండూరు సాయి, బత్తిని నాగేష్, ఎస్.కె రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవదళ్ చీఫ్ ఆర్గనైజర్‌గా సామల రవీందర్



**భువనగిరి, అక్టోబర్ 31 (మనం న్యూస్):** భువనగిరి మున్సిపాలిటీ లోని రాయిగిరికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఢిల్లీ మధ్యప్రదేశ్ కర్ణాటక, రాష్ట్రాలలో టిఓటి ట్రైనింగ్ విజయవంతం చేసుకున్న సామల రవీందర్ ను యాదాద్రి భువనగిరి జిల్లా సేవా దళ్ చీఫ్ ఆర్గనైజర్ గా ఆల్ ఇండియా సేవాదళ్ ఇండియా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సంగ్రామ్ తోడియా తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్, హైదరాబాదులోని గాంధీభవన్ లో ఆల్ ఇండియా సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ లాల్ జి ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడైన సామల రవీందర్ కు యాదాద్రి భువనగిరి కాంగ్రెస్ జిల్లా సేవా దళ్ చీఫ్ ఆర్గనైజర్ గా నియమామిక పత్రాన్ని వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సామల రవిందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని నా నియామాకమె నిదర్శమని అన్నారు. నియామకానికి సహకరించిన ఆల్ ఇండియా సేవాదళ్ చీఫ్ లల్ జి, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ మరియు ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ డిసిసి కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, టిపిసిసి డెలిగేట్ మెంబర్ తంగేలపల్లి రవికుమార్లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గ్రామ గ్రామాన సొనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. రాహుల్ గాంధీ ,ఆల్ ఇండియా ప్రెసిడెంట్ మల్లికార్జు ఖార్గే, టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి, ఆధ్వర్యంలో కేంద్ర,రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ 6ఫకార్యక్రమంలో ఎండి వాజిద్, ఏ నరసింహ, రమేష్, ఈ యాదగిరి, బత్తిని జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం: గండూరి నరసింహ ముదిరాజ్



**చండూరు - అక్టోబర్ 31 (మనం న్యూస్):** ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు అరచేతిలో వైకుంఠం చూపే ప్రయత్నం చేస్తుండు "బందు" లంటూ స్కీములు పెట్టి చివరికి బిఆర్ఎస్ కార్యకర్తలను లబ్ధిదారులను చేసిండు తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ మోసాలను అర్థం చేసుకున్నారు కెసిఆర్ పాలనపై విసిగి వేసారినారు అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి, బిసి సెల్ మున్సిపల్ అధ్యక్షులు లిగండూరి నరసింహ ముదిరాజ్, అన్నారు డిసెంబర్ 3 తర్వాత కెసిఆర్ ఫామ్ హౌస్ కెళ్ళి విశ్రాంతి తీసుకుంటాడు వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం లిఇందిరమ్మ రాజ్యంలి అని బడుగు బలహీన వర్గాలందరికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలియజేశారు, రైతులు రైతు కూలీలు శ్రామికులి పేద ప్రజలు పెద్ద సంఖ్యలో సంక్షేమ పథకాలు అందించే ప్రభుత్వం కోసం ఎదురుచూస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మునుగోడు ప్రజల 'గోడు'పోయి అభివృద్ధి చెందుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు లిమహమ్మద్ రఫీలి బిసి సెల్ ప్రధాన కార్యదర్శి లిఇడికూడలి లినరేందర్‌లి పట్టణ ఉపాధ్యక్షులు లిలిబొమ్మ కంటి లి మల్లేష్ ముదిరాజ్‌లి లి,గుంటి మధు,లి ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు లిఇరిగి శంకర్,లి ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షులు లితమ్మడగోయినలి లిసైదులు ముదిరాజ్,లి లివేంపాటిలి లిసంతోష్,లి లిఎర్రజెల్ల నాగేంద్ర,లి తదితరులు పాల్గొన్నారు.

# బెయిల్‌పై చంద్రబాబు విడుదల యాదగిరిగుట్టలో ప్రత్యేక పూజలు



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 31 (మనం న్యూస్)** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బెయిల్ పై విడుదలై బయటికి వస్తుండడంతో టిడిపి శ్రేణుల్లో ఆనందోత్సవాలు సంబరాలు చేసుకున్నారు. ఆలేరు తెలుగుదేశం పార్టీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి సింహద్వారం వద్ద యాదగిరిగుట్ట పట్టణ శాఖ ఆధ్వర్యంలో. ప్రత్యేక పూజలు నిర్వహించి టపాసులు కాల్చి తెలుగుదేశం పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు మరింత రెట్టింపు ఉత్సాహంతో ప్రజా సేవ చేయాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలని పూజ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలేరు తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ రేగు బాల నరసయ్య భువనగిరి పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు మోటకొండూరు మండల పార్టీ అధ్యక్షులు అనంతల నర్సింహారెడ్డి యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్ ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్ పట్టణ శాఖ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్ మోట కొండూరు మండలం శాఖ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజయ్య గౌడ్ వంగపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడపల్లి సత్తయ్య గంధ మల్ల చంద్రయ్య సజ్జ శేషగిరిరావు సుంచు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీకి నివాళులు



**దామరచర్ల సెప్టెంబర్ 31(మనం న్యూస్ ):** దామరచర్ల మండల కేంద్రంలో మండల మైనార్టీ నాయకులు ఖాదర్ జాకీర్ ఆధ్వర్యంలో ఉక్కు మహిళ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ 39వ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రధానమంత్రి గా పనిచేసిన కాలంలో గరీబ్ హటావో నినాదంతో దేశ లోని అన్ని వర్గాల పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నది. దేశం కోసం ఆమె తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహానేత అని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల obc అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ , మండలకాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి విజయ్, ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు, అలుగుల దుర్గారావు, మంగయ్య, షాబుద్దీన్, రాజేష్, sk మహమ్మద్ , రామకృష్ణ పాల్గొన్నారు.

# స్కూల్ విద్యార్థులకు ఉచిత డెంటల్ చెకప్ క్యాంప్




భువనగిరి, అక్టోబర్ 31 (మనం న్యూస్): చావా ఫౌండేషన్ మరియు ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ వారిచే ఇండియా మిషన్ స్కూల్ నందు మంగళవారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం నందు దంత వైద్య నిపుణురాలు డాక్టర్ చావా అశ్లేష పాల్గొన్నారు. డాక్టర్ ఆధ్వర్యంలో పాఠశాలల్లోని 250 మంది పైన విద్యార్థులకు ఉచితంగా దంత పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు స్కూల్ కరస్పాండెంట్ జుడా, ప్రిన్సిపల్ జోసఫ్, సి డబ్ల్యూ సి చైర్మన్ బండారు జయశ్రీ, ఇన్నర్ వీల్ క్లబ్ భువనగిరి పాస్ట్ ప్రెసిడెంట్ లావణ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమం నందు విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి వారికి ఉన్న సమస్యలను మరియు ట్రీట్మెంట్ విధానాన్ని పూర్తిగా వివరించి విద్యార్థులకు అవసరమగు మందులను మరియు టూత్ పేస్ట్ లను శ్రీ ఆర్కే హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

# దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి ఘటనను తీవ్రంగా ఖండించిన కర్రె వెంకటయ్య



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 31 (మనం న్యూస్):** దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ ప్రభాకర్ రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని యాదగిరిగుట్ట బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య తీవ్రంగా ఖండించారు. మంగళవారం యాదగిరిగుట్టలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో దాడులు, హత్యాయత్నాలు సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని అన్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డి పై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో ప్రజాతీర్పును ఎదుర్కొలేక నిరాశలో కాంగ్రెస్ పార్టీ భౌతికదాడులకు దిగుతున్నదని మండిపడ్డారు. రైతు బంధు జిల్లా డైరెక్టర్ మిట్ట వెంకటయ్య గౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కసావు శ్రీనివాస్ గౌడ్, యాదగిరిగుట్ట పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, బీఆర్ఎస్ నాయకులు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరుకల హేమేందర్ గౌడ్, అంకం నర్సింహ, కళ్లెం స్వాతి, ముఖ్యర్ల శ్రీశైలం, బండ రామస్వామి, కొన్యాల నర్సింహారెడ్డి, ఎండీ జమాల్ తదితరులు పాల్గొన్నారు.